



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
మే 30, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## కాంగ్రెస్ మునిగే నావ నేనెందుకు చేరతా: కవిత

'కాంగ్రెస్ మునిగి పోయే పడవ. ఆ పార్టీులో నేనెందుకు చేరతా?. చేరితే ఏంటి లాభం? నేను కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు జరిపినట్లు జరుగుతున్న ప్రచారం శుద్ధ అబద్ధం. నేను కేసీఆర్‌కు రాసిన లేఖను కుట్రపూరితంగా లీక్ చేశారు. 2013 తర్వాత నేను కాంగ్రెస్ నేతలు ఎవరితోనూ మాట్లాడలేదు. రెండు జాతీయ పార్టీలు.. కాంగ్రెస్, బీజేపీతో తెలంగాణకు నష్టమే. అయినా బీఆర్ఎస్‌ను కొందరు నేతలు బీజేపీకి అంటగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీని బీజేపీలో విలీనం చేసేందుకు 101 శాతం ప్రయత్నాలు జరిగాయి.

- ఆ పార్టీతో సంప్రదింపులనేప్రచారం శుద్ధ అబద్ధం
- నా తండ్రి నుంచి నన్నువిడదీసేందుకు కుట్రలు
- పార్టీకి, కుటుంబానికి దూరంచేసేందుకు ప్రయత్నాలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఘాటు వ్యాఖ్యలు
- నన్ను పార్టీ నుంచి బయటకు పంపితే ఎవరికి లాభం?
- నా లేఖను ఎవరో కుట్రపూరితంగా లీక్ చేశారు
- నేను మా నాన్నకు లేఖ రాస్తే మీకు నొప్పేంది?..
- పెయిడ్ ఆర్టిస్టులతో దుష్ప్రచారం చేయిస్తున్నారు
- నేను అసలే మంచిదాన్ని కాదు..నోరు విప్పితే తట్టుకోలేరు
- కేసీఆర్ బలమైన నాయకుడు.. ఆయనే మళ్లీ ముఖ్యమంత్రి
- మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్

హైదరాబాద్: నేను మద్యం కేసులో జైల్లో ఉన్నప్పుడే ఈ ప్రతిపాదనను నా వద్దకు తీసుకు వస్తే వ్యతిరేకించా. బీఆర్ఎస్ స్వతంత్రంగా ఉండాలన్నదే నా అభిమతం. తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు, ఆరు నెలలు కాదు.. ఏడాదైనా జైల్లో ఉంటా.. పార్టీని బీజేపీలో విలీనం చేయొద్దని కోరా. అప్పటినుంచే నా తండ్రి కేసీఆర్ నుంచి నన్ను విడదీసే కుట్రలు, పార్టీకి, కుటుంబానికి దూరం చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. నన్ను పార్టీ నుంచి బయటకు పంపితే జరిగే లాభం ఎవరికి?' అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత, తన తండ్రి కేసీఆర్‌కు ఆమె రాసిన లేఖ బయటకు రావడం, ఆ నేపథ్యంలో కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయంటూ వ్యాఖ్యానించడం, తదితర పరిణామాల నేపథ్యంలో..కవిత గురువారం తన నివాసంలో మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. పార్టీ పనితీరు, నేతల వ్యవహారశైలి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, అన్న కేటీఆర్ పేరు ప్రస్తావించకుండా ఆయనపై.. ఘాటు వ్యాఖ్యలు చేశారు. పూర్తి వివరాలు కవిత మాటల్లోనే..

### పార్టీని కేసీఆర్ కాపాడుకోవాలి..

కేసీఆర్‌కు 25 ఏళ్లుగా వందల లేఖలు రాస్తున్నా. అందులో తప్పేముంది. సాధారణంగా లేఖను చదివిన కేసీఆర్ చింపేస్తారు. నా కర్మ బాగా లేకో మరొకటో తెలియదు. కానీ ఎవరో కుట్ర పూరితంగా లేఖను బయటకు లీక్ చేశారు. లీకు వీరులను బయట పెట్టి చర్యలు తీసుకోవాలని కోరుతుంటే గ్రీకు వీరుల్లా

(మిగతా 2వ పేజీలో)



## ట్రంప్‌నకు తలొగ్గిన మోడీ

- 140కోట్ల మంది దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని అమెరికా అధ్యక్షుడి కాళ్ల వద్ద తాకట్టుపెట్టారు
- 1971లో పాక్‌ను చిత్తుగా ఓడించి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేసిన ఉక్కుమహిళ ఇందిరా
- అమెరికా ఒత్తిడిని ఖాతరు చేయని ఇందిర తెగువ మోడీకేది?
- ట్రంప్ బెదిరించినప్పుడు మోడీ అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదు
- పాకిస్తాన్ 36మంది సైనికులను చంపితే కేంద్రం ఏం చేసింది?
- ఎన్ని రఫెల్ యుద్ధ విమానాలను పాక్ కూల్చిందో చెప్పాలి
- జైహింద్ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : ట్రంప్ మాటలకు తలొగ్గి యుద్ధా న్ని ప్రధాని మోడీ మధ్యలో ఆపారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం పాకిస్థాన్‌తో యుద్ధం అంటే దేశ ప్రజలు వీరతిలకం దిద్ది యు ద్ధం చేయమంటే ట్రంప్ చెప్పారని ప్రధాని మోడీ యుద్ధం విరమించారని సి ఎం ఎద్దేవా చేశారు. యుద్ధమనేది వారి సొంత వ్యవహారం కాదని, దేశ భద్రత కు సంబంధించిన అంశమని ఆయన తెలిపారు. మోడీ ప్రభుత్వం దేశ భద్రత ను ట్రంప్ దగ్గర తాకట్టుపెట్టిందని ఆయన ఆరోపించారు. భారత సైనికుల ఆత్మస్థైర్యాన్ని బిజెపి దెబ్బతీసిందని అందులో భాగంగా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపడానికే తాము ఈ జైహింద్ ర్యాలీని చేపట్టామని సిఎం రేవంత్ తెలిపారు. మేడ్చల్ జిల్లా

(మిగతా 2వ పేజీలో)




## వీడియో కాన్ఫరెన్స్‌లు పనిలేక కాదు!

- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఇంత జాప్యమా?
- ఎమ్మెల్యేలతో ఎందుకు సమన్వయం చేసుకోవడం లేదు?
- కలెక్టర్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం
- జూన్ 6లోపు లబ్ధిదారుల జాబితా సిద్ధం కావాలని ఆదేశం
- హనుమకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లాపై సమీక్ష

వరంగల్: ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఎంపికలో తీవ్ర జాప్యం జరుగుతుండటంపై రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యేలతో ఎందుకు సమన్వయం చేసుకోలేకపోతున్నారని జిల్లాల కలెక్టర్లను నిలదీశారు. అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలసి హనుమకొండ కలెక్టరేట్‌లో గురువారం ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లాలో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాలం ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణపై కలెక్టర్లు, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జూన్ 6 లోపు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి ప్రొసీడింగ్స్ ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. 'ముఖ్యమంత్రి, మంత్రులంతా రెగ్యులర్‌గా

(మిగతా 2వ పేజీలో)

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. 3 రోజుల్లో ప్రభాకర్‌రావు భారత్ కు రావాలి: సుప్రీం



## క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా మల్లు రవి



# ఆపరేషన్ సిందూర్ ఆగదు

- ప్రధాని మోదీ స్పష్టీకరణ
- ఉగ్రవాదులకు, కుట్రదారులకు గుణపాఠం నేర్పడం ఖాయం
- ముష్కర మూకలను కోలుకోలేని రీతిలో దెబ్బకొడతామని హెచ్చరిక



గాంగ్‌టక్/అలీపూర్‌ద్వార్: ఉగ్రవాదులకు, వారి వెనుక ఉన్న అసలైన కుట్రదారులకు తగిన గుణపాఠం నేర్పడానికి ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ ఆగదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తేల్చిచెప్పారు. ముష్కర మూకలను కోలుకోలేని రీతిలో దెబ్బకొట్టడం ఖాయమని అన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ఎగదోస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు. ప్రధాని మోదీ గురువారం సిక్కిం రాష్ట్ర 50వ అవతరణ దినోత్సవంలో వర్చువల్‌గా పాల్గొన్నారు. అనంతరం పశ్చిమ బెంగాల్, బిహార్‌లో పర్యటించారు. పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించారు. మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గత నెలలో జరిగిన ఉగ్రదాడి భారతీయ ఆత్మ, ఐక్యత, మానవత్వంపై జరిగిన దాడిగా ప్రధాని అభివర్ణించారు. ఈ దాడి పట్ల నిర్ణయాత్మకంగా స్పందించామని, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు తగిన రీతిలో గట్టిగా బుద్ధి చెప్పామని అన్నారు. పాకిస్తాన్ భూభాగంలో ముష్కరుల స్థావరాలు, మౌలిక సదుపాయాలు, వైమానిక కేంద్రాలను ధ్వంసం చేశామని చెప్పారు. ఉగ్రవాదంపై పోరాటంలో మనదేశం మొత్తం ఐక్యంగా

(మిగతా 2వ పేజీలో)

# కలసపాటి డెవలపర్స్ వారి గ్రీన్ ఫీల్డ్స్ ఫేస్ 3 నూతన వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ

## ముఖ్య అతిథిగా హాజరైన కలసపాటి డెవలపర్స్ అధినేత రామకృష్ణారావు మార్కెటింగ్ డైరెక్టర్ మధ్య కోలాహలంగా బ్రోచర్ ఆవిష్కరణ





ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగం లో ప్రజాధరణ పొందిన ప్రముఖ సంస్థ కలసపాటి డెవలపర్స్ వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫోర్త్ సిటీగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మహేశ్వరం మండలంలో గ్రీన్ ఫీల్డ్స్ 1, 2 వెంచర్ ల ను దిగ్విజయంగా పూర్తిచేసుకుని లేదు...గ్రీన్ ఫీల్డ్స్ ఫేస్ 3 నూతన వెంచర్ ఏర్పాటు చేయనున్నారు, ఈ నూతన వెంచర్ బ్రోచర్ ఆవిష్కరణ కలసపాటి డెవలపర్స్ వారి ఎల్ బి నగర్ బ్రాంచ్ ఆఫీస్ లో కలసపాటి డెవలపర్స్ అధినేత రామకృష్ణారావు సమక్షంలో మార్కెటింగ్ డైరెక్టర్స్, ఏజెంట్స్, టెలి కలర్స్, ఆఫీస్ సిబ్బంది మధ్య ఘనంగా నూతన వెంచర్ బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమానికి కలసపాటి డెవలపర్ సంస్థ డైరెక్టర్ లు బండారు మనుదీప్, జిషాన్అలీ, ములుగురు శీను, రాము, రమేష్, దేవుడు నాయుడు (శివ)ఉష్కా గుల మహేష్, బ్రహ్మం, శ్రీనివాస్, సత్యనారాయణ, జె.పి రామన్, అశోక్ , కార్తీక్, కృష్ణారావు, నరేష్, నాసా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రముఖ రియాల్టర్ బండారు మనుదీప్ జన్మదిన వేడుకలు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కలసపాటి డెవలపర్స్ అధినేత రామకృష్ణారావు మార్కెటింగ్ డైరెక్టర్స్





ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : ఎల్ బి నగర్ కలసపాటి డెవలపర్స్ బ్రాంచ్ ఆఫీస్ లో ప్రముఖ రియాక్టర్ బండారు మనుదీప్ జన్మదిన సందర్భంగా కలసపాటి డెవలపర్స్ అధినేత రామకృష్ణారావు బొకే అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ మనుదీప్ రియల్ ఎస్టేట్ రంగంలో పేరు ప్రతిష్టలు అతి చిన్న వయసులో సంపాదించుకున్నాడని ఈ రియల్ ఎస్టేట్ రంగంలో మరింతగా రాణించాలని తెలిపారు,

**బండారు మనుదీప్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన- మిత్ర బృందం**

రియల్ ఎస్టేట్ మిత్రుడు బండారు మనుదీప్ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, ప్రముఖ రియాల్టర్ జిశాన్ పటేల్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సౌమ్యుడు, స్నేహశీలి,మృదు స్వభావి, మంచి మనిషి,స్నేహానికి గౌరవాన్ని ఇచ్చే వాడు, రియల్ ఎస్టేట్ రంగంలో నిజాయితీగా పనిచేస్తూ అందరి మన్ననలు అందుకున్న మా అత్యంత ఆత్మీయుడు సోదరుడు బండారు మనుదీప్ కు జన్మదిన శుభాకాంక్షలు. భవిష్యత్ లో రియల్ ఎస్టేట్ రంగంలో ఇంకా మంచి ఉన్నత స్థాయిలోఉండాలని,ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషం గా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు మార్కెటింగ్ డైరెక్టర్లు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ మార్కెట్లోకి కొత్త ఎలక్ట్రిక్ బైక్స్


హైదరాబాద్: ఎలక్ట్రిక్ మోటర్సైకిల్స్ తయారీ సంస్థ ఒబెన్ ఎలక్ట్రిక్ తెలంగాణ మార్కెట్లోకి ప్రవేశించింది. హైదరాబాద్లో రెండు, వరంగల్లో ఒకటి చొప్పున మొత్తం 3 షోరూమ్లను ప్రారంభించింది. వీటిలో సర్వీస్ సెంటర్లు కూడా ఉంటాయి. ఒక్కో కొత్త షోరూమ్లో రోర్ ఈజెడ్ వాహనాన్ని కొనుగోలు చేసిన తొలి 30 కస్టమర్లకు కాంప్లిమెంటరీగా బంగారు నాణెం అందిస్తున్నట్లు సీఈవో మధుమిత అగ్రవాల్ తెలిపారు.రోర్ ఈజెడ్ వాహనం ధర రూ. 89,999గా ఉంటుంది. ఒకసారి చార్జ్ చేస్తే 175 కి.మీ. రేంజి ఇస్తుంది. 2026 ఆర్థిక సంవత్సరం ఆఖరు నాటికి 50 నగరాల్లో 100 పైచిలుకు షోరూమ్లు, సర్వీస్ సెంటర్లను ప్రారంభించనున్నట్లు వివరించారు. ప్రస్తుతం 35 షోరూమ్లు ఉన్నాయి. ఒబెన్ ఎలక్ట్రిక్ దేశవ్యాప్తంగా 15 కొత్త షోరూమ్లను ప్రారంభించగా పంజాబ్, గుజరాత్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కొత్తగా అడుగు పెట్టింది. దీనితో పాటు ఇప్పటికే ఉన్న మార్కెట్లలో తన పరిధిని బలోపేతం చేసుకుంది. ఢిల్లీ ఎన్సీఆర్, మహారాష్ట్ర, కేరళ, ఉత్తర ప్రదేశ్లలో కొత్త అవుట్లెట్లను ప్రారంభించింది.



# దేశీయ మార్కెట్లో ఆస్ట్రియన్ బ్రాండ్ బైక్ లాంచ్: రేటెంతంటే?

కేటీఎం కంపెనీ ఇండియన్ మార్కెట్లో.. 390 ఎండ్యూరో ఆర్ బైక్ లాంచ్ చేసింది. దీని ధర రూ. 3.37 లక్షలు (ఎక్స్ షోరూమ్). ఈ బైక్ డిజైన్, ఫీచర్స్ చాలావరకు ఇప్పటికే మార్కెట్లో అమ్మకానికి ఉన్న కేటీఎం 390 అడ్వెంచర్ మాదిరిగా ఉంటాయి. అయితే దీని ధర స్టాండర్డ్ 390 అడ్వెంచర్ కంటే రూ. 31,000 తక్కువ.కొత్త కేటీఎం 390 ఎండ్యూరో ఆర్.. సస్పెన్షన్ ట్రావెల్, గ్రౌండ్ క్లియరెన్స్ రెండూ కూడా భారతీయ రోడ్లకు అనుకూలంగా ఉంటాయి. కాబట్టి ఇది మంచి రైడింగ్ అనుభూతిని కలిగిస్తుంది. ఇందులోని 399 సీసీ సింగిల్ సిలిండర్ లిక్విడ్ కూల్డ్ ఇంజిన్ 46 హార్స్ పవర్, 39 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తుంది. సింగిల్-పీస్ సీటులోనే విలీనమైన ఫ్యూయెల్ ట్యాంక్ ఇక్కడ చూడవచ్చు. దీని కెపాసిటీ 9 లీటర్లు. ఈ బైక్ ప్రత్యేకింగ్ ఆఫ్ రోడింగ్ ప్రియుల కోసం డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. కంపెనీ ఈ బైక్ కోసం బుకింగ్స్ స్వీకరించడం ప్రారంభించింది. డెలివరీలు త్వరలోనే ప్రారంభమవుతాయి.

# సగం కంటే తక్కువ ధరకే ఐఫోన్ 15



ప్రీమియం ఫోన్లలో ఐఫోన్కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ ఫోన్ను ఉపయోగించాలని చాలా మందికి ఉంటుంది. అయితే దాని అధిక ధర కారణంగా ఐఫోన్ను కొనడం అందరికీ వీలుకాదు. కానీ ఇప్పుడు అతి తక్కువ ధరకు లేటెస్ట్ ఐఫోన్ను సొంతం చేసుకునే అవకాశం వచ్చింది.2023లో విడుదలైనప్పటి నుండి యాపిల్ ఐఫోన్ 15.. వివిధ అమెజాన్ డీల్స్ స్థిరంగా లిస్ట్ అవుతూ వస్తోంది. సాధారణంగా ఇచ్చే డిస్కౌంట్లు పెద్దగా వినియోగదారుల దృష్టిని ఆకర్షించనప్పటికీ, ఇప్పటికీ ఆ ఫోన్ను కొనుగోలు చేయాలనుకునేవారికి మాత్రం ఈ సారి డీల్ విలువైన అవకాశాన్ని అందిస్తోంది.


**ఐఫోన్ 15 అమెజాన్ డీల్**

రాబోయే ఐఫోన్ 16 సిరీస్తో అమెజాన్ ఇప్పుడు ఐఫోన్ 15పై గణనీయమైన ధర తగ్గింపును ప్రవేశపెట్టింది. ఇది గతంలో కంటే మరింత ఆకర్షణీయంగా ఉంది. యాపిల్ ఐఫోన్ 15 (128 జీబీ, బ్లాక్) ప్రస్తుతం అమెజాన్లో రూ .79,900 ప్రారంభ ధర, దానిపై 23 శాతం డిస్కౌంట్తో రూ.61,400 ధరకు లిస్ట్ అయింది. ఇంకా ఎక్కువ పొదుపు చేయాలనుకునేవారు అమెజాన్ ట్రేడ్-ఇన్ ప్రోగ్రామ్ను సద్వినియోగం చేసుకోవచ్చు.ఉదాహరణకు, ఉపయోగించిన పాత ఐఫోన్ 14 ప్లస్ (512 జీబీ) ను మంచి స్థితిలో ఉంటే దాన్ని ఎక్స్ఛేంజ్ చేస్తే రూ .29,500 తగ్గింపు లభిస్తుంది. ఇలా ఐఫోన్ 15 నికర ధర రూ .31,000 కు తగ్గుతుంది. అదనంగా అమెజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డును ఉపయోగించి కొనుగోలు చేసిన వినియోగదారులకు రూ .3,070 అదనపు తగ్గింపు లభిస్తుంది. ఇది తుది ధరను కేవలం రూ .28,830 కు తగ్గిస్తుంది.

**ఐఫోన్ 15 స్పెసిఫికేషన్లు, ఫీచర్లు**

ఈ ఫోన్ 6.1 అంగుళాల డిస్ప్లేను కలిగి ఉంటుంది. ఇది పింక్, ఎల్లో, గ్రీన్, బ్లూ, బ్లాక్ కలర్ ఆప్షన్లలో లాంచ్ అయింది. యాపిల్ మునుపటి మోడళ్ల డిజైన్ ఉన్నప్పటికీ సాంప్రదాయ నాచ్ కు బదులుగా డైనమిక్ ఐలాండ్ నాచ్ ను ప్రవేశపెట్టింది. ఇది ఐఫోన్ 14 ప్రో మోడళ్లలో మంచి ఆదరణ పొందింది.ఈ మోడల్ లో 48 మెగాపిక్సెల్ ప్రైమరీ కెమెరా సెన్సార్ ఉంది. ఇది పగటిపూట, తక్కువ-కాంతి, పోర్ట్రెయిట్ ఫోటోగ్రఫీకి మెరుగ్గా ఉంటుంది. ఐఫోన్ 15 "ఆల్ డే బ్యాటరీ లైఫ్" కలిగి ఉందని యాపిల్ పేర్కొంది. అయితే వాస్తవ వినియోగంలో ఇది సగటు వినియోగంతో 9 గంటలకు పైగా ఉంటుందని సూచిస్తుంది. ఇందులో యూఎస్బీ టైప్-సి ఛార్జింగ్ పోర్ట్ ఉంది. ఇది యాపిల్ ఎ16 బయోనిక్ చిప్ తో పనిచేస్తుంది.

# మారుతున్న ట్రెండ్.. 2025లో ఆ కార్లకే డిమాండ్!



అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో చాలామంది సొంతంగా వాహనం కలిగి ఉండాలని భావిస్తున్నారు. ఈ కారణంగానే కార్ల కొనుగోలు చేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. 2025 మొదటి త్రైమాసికంలో కార్ల అమ్మకాలకు సంబంధించిన డేటాను యూజ్డ్ కార్ ప్లాట్ఫామ్ స్పిన్నీ విడుదల చేసింది. స్పిన్నీ డేటా ప్రకారం.. 2025 మొదటి త్రైమాసికంలో ప్రీ-ఓన్డ్ కార్ మార్కెట్లో గణనీయమైన మార్పులను నివేదించింది. అమ్మకాలలో 77 శాతం డిజిటల్ లావాదేవీల ద్వారా జరుగుతున్నాయి. మహిళా కొనుగోలుదారుల సంఖ్య 28 శాతం పెరిగింది. మొదటిసారి కారు కొనుగోలు చేసినవారు 74 శాతం ఉన్నట్లు తెలుస్తోంది. ఆటోమేటిక్ కార్ల అమ్మకాలు 29 శాతం పెరిగినట్లు నివేదికలో వెల్లడించింది.బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీలు, పూణేలలో కార్ల కొనుగోలుదారులు ఎక్కువగా ఉన్నాయి. అంతే కాకుండా మారుతి సుజుకి, హ్యుందాయ్, హోండా బ్రాండ్ కార్లను అధికంగా ఇష్టపడి కొనుగోలు చేస్తున్నారని నివేదిక ద్వారా తెలుస్తోంది. తెలుపు, బూడిద, ఎరుపు రంగు కార్లకే డిమాండ్ ఎక్కువని స్పిన్నీ స్పష్టం చేసింది. డిజిటల్ లావాదేవీలు 2023లో 70 శాతం, 2024లో 75 శాతం ఉండగా 2025 మొదటి త్రైమాసికంలో 77 శాతానికి చేరింది. 25 నుంచి 30 ఏళ్ల వయసున్న వారిలో 57 శాతం మంది లోన్ ద్వారానే కార్లను కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. మహిళా కొనుగోలుదారుల సంఖ్య కూడా పెరుగుతోంది. 2024లో 26 శాతం మంది మహిళా కొనుగోలుదారులు ఉండగా.. 2025 నాటికి వీటి సంఖ్య 28 శాతానికి పెరిగింది.60 శాతం మంది మహిళలు ఆటోమేటిక్ హ్యాచ్బ్యాక్లను ఇష్టపడుతుంటే.. 18 శాతం మంది కాంపాక్ట్ SUVలను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. లోన్ ద్వారా కార్లను కొనుగోలుచేస్తున్న మహిళలు 27 శాతం ఉన్నారని నివేదికలో వెల్లడైంది. రెనాల్ట్ క్విడ్, హ్యుందాయ్ గ్రాండ్ ఐ10, మారుతి సుజుకి స్విఫ్ట్ వంటి వాహనాలు అధిక ప్రజాదరణ పొందుతుండగా.. కాంపాక్ట్ SUVల విభాగంలో ఫోర్డ్ ఎకోస్పోర్ట్, టాటా నెక్సాన్, హ్యుందాయ్ వెన్యూ ఉన్నాయి. అమ్మకాల్లో 84 శాతం పెట్రోల్ కార్లు, 10 శాతం డీజిల్ కార్లు, 4 శాతం CNG కార్లు, 2 శాతం ఎలక్ట్రిక్ కార్లు ఉన్నట్లు తెలుస్తోంది. టాటా నిక్సన్ ఈవీ విభాగంలో అగ్రస్థానంలో నిలిచింది. సెకండ్ హ్యాండ్ కార్ మార్కెట్ కూడా బాగా అభివృద్ధి చెందితోంది. అంటే కొనుగోలుదారుల్లో చాలామంది సెకండ్ హ్యాండ్ కార్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

# కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచడం హర్షనీయం

**కేంద్రంలో రైతు ప్రభుత్వం -రాష్ట్రములో రాక్షస ప్రభుత్వం..**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 29

రానున్న ఖరీఫ్ సీజన్ కు సంబందించి పద్నాలుగు రకాల పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచుతు 2.70లక్షల కోట్ల బడ్జెట్ విడుదల చేయడం హర్షనీయమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ అన్నారు. మోదీ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని మరోసారి రుజువయిందని రాష్ట్రములో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట రాక్షసంగా ప్రవర్తిస్తోందని రైతులు పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయడంలో విఫలం అయిందన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దయితే పట్టించుకునే నాథుడే లేడన్నారు. ఎన్నికల్లో రైతులకిచ్చిన హామీలు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, ఎకరానికి పదిహేను వేలు రైతు భరోసా, కౌలు రైతులకు ఏడాదికి పన్నెండు వేలు, ధాన్యం క్వింటాలుకు అయిదు వందలు బోనస్ అంటూ బోగస్ మాటలు చెప్పి రైతులను మోసం చేసి రాక్షసానందం పొందుతుందని అన్నారు. సకాలంలో వరిధాన్యం కొనుగోళ్లు ప్రారంభించక పోవడం వల్ల రైతులు మిలర్లను ఆశ్రయించడంతో తక్కువ ధరకే ధాన్యం అమ్ముకోవాల్సి వచ్చిందన్నారు. ఉత్పత్తి అయిన ధాన్యంలో సగానికి పైగా మిలర్లకే అమ్ముకున్న మిగిలిన ధాన్యాన్ని కూడా కొనలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం వల్ల అకాల వర్షాలకు ధాన్యం తడిసిందని, తడిసి రంగు మారిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వరిధాన్యం కొనుగోలు విషయంలో ఎవరైనా దుష్ప్రచారం చేస్తే కేసులు పెట్టండి అని స్వయంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించడం రాక్షస పాలనను తలపిస్తోందని అన్నారు. ఈసమావేశంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, బన్న సంజీవ్, కునారపు భూమేష్, మహిళా మోర్చా నాయకురాల్లు సాంబారి కళావతి, దురిశెట్టి మమత తదితరులు పాల్గొన్నారు..



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**- ఎస్సై మాధవరెడ్డి, ఏఓ సురేష్**

కల్వకుర్తి మే 29 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయానికి సంబంధించిన విత్తనాలు, ఎరువులు,మందులు,నకిలీవి అమ్మితే కఠిన చర్యలు తప్పవని పట్టణ ఎస్సై మాధవరెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని పలు ఫర్టిలైజర్ షాపులను వ్యవసాయ శాఖ అధికారి సురేష్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపులలో నిలువ ఉన్న వ్యవసాయ ఉత్పత్తులను, రికార్డులను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి రసీదులు లేకుండా విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని నకిలీ విత్తనాలు,మందులు, అమ్మితే షాపులు సీజ్ చేసి షాపు యజమానుల పై కఠిన చర్యలు తీసుకుంటామని అత్యధిక లాభాలు గడించాలని ఆశతో పట్టణంలోని కొన్ని ఫెర్టిలైజర్ షాపుల యజమానులు నాసిరకం ఉత్పత్తులను రైతులకు అంటగడుతూ రసీదులు లేకుండా విత్తనాలు అమ్మితే అటువంటి వారి పై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో వ్యవసాయ శాఖ లైసెన్సు లేకుండా వ్యాపారం చేసివారి దగ్గర కొనుగోలు చేయవద్దని అదేవిధంగా కొనుగోలు చేసిన ప్రతి పాకెట్ కు రసీదు తీసుకొని భద్రపరుచుకోవాలని రైతులకు తెలియజేశారు.



# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

కల్వకుర్తి మే 29 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం లోని ఎమ్మెల్యే కార్యాలయంలో రైతులకు 25 కేవి ట్రాన్స్ఫార్మర్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి చేతుల మీదగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు, నాయకులు అశోక్ రెడ్డి, సంజీవ్ యాదవ్, నాని,రైతులు పాల్గొన్నారు.

# మిగులు భాషా పండితుల పదోన్నతులకు కృషి చేస్తా.

**టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొంరయ్య.**

**టీచర్స్ ఎమ్మెల్సీ కి భగవద్గీత అందజేసిన ఆర్.యు.పి.పి. రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్.**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 29

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొంరయ్య గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో జరుగుచున్న ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలను సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు పక్షాన రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ ఎమ్మెల్సీ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ భగవద్గీత ప్రదానం చేసి, వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపత్రం లో 1/2005 అక్ట్ రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి నోషనల్ సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించాలని ప్రాథమిక పాఠశాల ల్లో హిందీని ప్రవేశపెట్టి తెలుగు హిందీ పండితులను నియమించి, మిగిలిన భాషాపండితులందరికి పదోన్నతులు కల్పించాలని, 60% పి.ఆర్.సి ని ప్రటింపజేసి పెండింగ్ డి.ఎ. లు, పెండింగ్ బిల్లులు మంజూరు చేయించాలనే తదితర సమస్యలు పరిష్కరించాలని కోరడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి పరిష్కారానికి కృషి చేస్తానని టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొంరయ్య తెలిపారు.



# మృతుడు కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సహాయం:

కల్వకుర్తి మే 29 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లీ గ్రామానికి చెందిన కొంగళ్ళ మల్లయ్య అనే రైతు కూలీ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.ఈ విషయాన్ని తుర్కలపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతి కుటుంబానికి సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు నాగరాజు, ఉప సర్పంచ్ బీరయ్య, మల్లయ్య, పరుషరాములు, సైదులు, వెంకటయ్య,రాముల,సత్యనారాయణ పాల్గొన్నారు.

# షరతులు లేకుండా ఇంటి నిర్మాణం, యువవికాసం అమలు చేయాలి

**లబ్ధిదారుల సంఖ్య కుదింపునకు నిబంధనల కుట్ర**

**జెడ్పి తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్.**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 29


తెలంగాణా ప్రభుత్వం నిరుపేదలు, నిరుద్యోగులకై అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలని జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో బీఅర్ఎస్ పట్టణ, మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్య పెట్టె విధంగా ఉన్నాయని ఏద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం స్థలం కేవలం అర గుంట కే పరిమితం చేయడంతో ఇందిరమ్మ లబ్ధిదారులకు నిరాశే మిగిలే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం నిబంధనలు అతిక్రమిస్తే బిల్లులు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. అరగుంట లో ఇల్లు కడితే బంధువులు వస్తే మెదిలే స్థలం ఉండదని, నిర్మాణం స్థలం పెంచి తదానుగుణంగా రూ.5 లక్షలు ఇవ్వడంతో పాటు, అర్హులైన వారందరికీ పథకం వర్తింపచెయ్యాలని డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ గృహ నిర్మాణ బిల్లులను అప్పటి బిఆరెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు మూడు రంగులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వంమే కట్టించిందన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇత్తేసీ పొత్తు కూడిన చందంగా కాంగ్రెస్ పాలన ఉందని విమర్శించారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో కూడా క్లారిటీ లేదని, ఓ వైపు శిబిల్ స్కోర్ కు సంబంధం లేదంటూనే మరో వైపు శిబిల్ స్కోర్ ఉన్నవారినే అర్హులుగా ఎంపిక చేశారన్నారు. ఇంటర్వ్యూ ల పేరుతో ప్రభుత్వం కాలయాపనా చేస్తూ యువతని ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పథకం అమలు కూడా దశల వారీగా ఉంటుందనే ప్రచారం నడుస్తున్న తరుణంలో స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రకటించిన రుణ పరిమితికీ తగ్గట్టుగా సబ్సిడీ రుణలు అందించాలని వసంత గారూ రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అనిల్, మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, కో ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రాణి, సాయి కుమార్, ఉదయ శ్రీ, మైనార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ ఎంపీటీసీ లు నాగరాజు, రాజేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీరాముల సత్య నారాయణ, మహేందర్, నాయకులు గంగారం, ప్రశాంత్ రావు, సోహెల్, శ్రీను గంగాధర్, రామచంద్రం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గుర్రం బాలరాజు-సుమతిల వివాహ స్వర్ణోత్సవ వేడుక.

**- అపురూప..వివాహ స్వర్ణోత్సవ వేడుకకు హాజరైన -ఐటి పాముల విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో చేనేత కార్మికుడు గుర్రం బాలరాజు-సుమతిల(వివాహ స్వర్ణోత్సవ) 50 సంవత్సరాల వివాహ బంధం పూర్తి చేసుకున్న సందర్భంగా వారి అల్లుడు జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయకుమార్-నవనీత వారి కుమారుడు ఐటి పాముల మల్లికార్జున్ పాల్గొని గుర్రం బాలరాజ్- సుమతిలకు నూతన పట్టు వస్త్రములను అందించి, వివాహ స్వర్ణోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఐటి పాముల విజయ్ కుమార్ మాట్లాడుతూ మా అత్త మామ లు 50 సంవత్సరాల వివాహ బంధంలో కష్ట నష్టాలను ఓర్చి, తమ పిల్లలను ఉన్నత స్థితిలో నిలబెట్టి నేటికీ 50 వసంతాల స్వర్ణోత్సవ వేడుకలు జరుపు కోవడం ఆనందంగా ఉంది అని అన్నారు. అత్త,మామలు ఆయురారోగ్యాలతో మరిన్ని వసం తాలు పూర్తి చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. గుర్రం బాలరాజు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు



# ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు వినతి పత్రం

దేవరకొండ మే 29 వార్త మిర్రర్ : వాస్తవాలు ప్రచురిస్తే పత్రిక విలేకరులకు బెదిరింపులు పాల్పడుతున్న డి సి హెచ్ పై చర్యలు తీసుకోవాలని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ దేవరకొండ అధ్యక్షులు వైయస్.కరుణాకర్ ఎమ్మెల్యే బాలునాయక్ వినతిపత్రం అందజేశారు. వైయస్.కరుణాకర్ మాట్లాడుతూ...ప్రవేట్ క్లినిక్ లకే పరిమితమైన ప్రభుత్వ వైద్యులపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు కోరినారు. అదేవిదంగా దేవరకొండ ఏరియా ప్రభుత్వా ఆసుపత్రిలో సమయాపాలన పాటించని డాక్టర్ల పైన చర్యలు తీసుకోవాలని పత్రికలో వార్త రాయడంపై జర్నలిస్టులకు డి సి హెచ్ జిల్లా అధికారి మాతృనాయక్ ఫోన్ చేసి కేసులు పెడతాంఅని భయపాంత్రులకు గురి చేస్తున్నారు. కావున వెంటనే డి సి హెచ్ పైన మరియు సమయపాలన పాటించని డాక్టర్ల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ దేవరకొండ తరుపున ఎమ్మెల్యే బాలు నాయక్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్నటువంటి వైద్యులు ఎక్కువ వాళ్ళ ప్రవేట్ క్లినిక్ లకే టైం కేటాయించడం జరుగుతుంది అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి టైం కేటాయించడం లేదు... వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి వాళ్ళ మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. డిసిహెచ్ పైన వెంటనే చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల సంఘాల ఆలోచన అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ దేవరకొండ సభ్యులు పాల్గున్నారు.



# నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు 100 కెవిఏ పంపిణీ ట్రాన్స్ఫార్మర్ ఛార్జ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 29

జగిత్యాల జిల్లా రాయికల్ సెక్షన్ పరిధిలోని ప్రగతి స్కూల్ సమీపంలో గల ప్రాంతానికి మరింత స్థిరమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు, వేసవి చర్యా ప్రణాళిక (సమ్మర్ ఆక్షన్ ప్లాన్)లో భాగంగా ఒక 100 కెవిఏ పంపిణీ ట్రాన్స్ఫార్మర్ (డిటిఆర్) ను నేడు విజయవంతంగా చార్జ్ చేయడం జరిగింది. ఈ నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభంతో ప్రగతి స్కూల్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ ఒత్తిడి తగ్గించబడుతూ, వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించనున్నాయి. ఈ కార్యక్రమంలో టి. సింధూర్ శర్మ , అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్ (ఏడిఈ), నవీన్ తుమ్మల గారు అసిస్టెంట్ ఇంజనీర్ (ఎఈ), సబ్ ఇంజినీర్లు సంతోష్ మరియు రాజు, మాజీ చైర్మన్ మోర హన్మండ్లు, మహేందర్, రాకేష్ నాయక్, రామ్‌కీ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 29... నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ఎన్టీఆర్ చిత్ర.పటానికి టిడిపి శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సికింద్రాబాద్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు కాత విజయ్ కుమార్,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నాలుబందు శ్రీనివాస్,టిటీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సంధ్య పోగు రాజశేఖర్ , విక్రమ్ , రామారావు పాల్గొన్నారు.

మన దేవుళ్లతో

# స్పానిష్ కంపెనీ బిజినెస్

అమెరికాలో వీళ్లకు భలే గిరాకీ కూడా!





శుక్లాంబరధరం విష్ణుం.. ముద్దొచ్చే బొజ్జ గణపతి. కౌసల్య సుప్రజారామ.. నిలువెత్తు వేంకటేశ్వరుడు. తల్లీనిన్ను దలంచి.. చిరునవ్వుల సరస్వతీదేవి. వందే వందారు మందారం ఇందిరానంద కందలమ్..సిరులతల్లి లక్ష్మీదేవి. నాగేంద్రహారాయ త్రిలోచనాయ.. శివాత్మకమైన మహా లింగం. అంతేనా.. తథాగత బుద్ధుడు, కరుణామయుడైన క్రీస్తు, ప్రేమైక జీవులు రాధాకృష్ణులు.. ఇలా అనేకానేక రూపాలు మనల్ని ఆధ్యాత్మిక జగత్తువైపు లాక్కెళ్తాయి. దేనికదే అపురూపం. ప్రతి బొమ్మలోనూ జీవకళ, అంతులేని వింత కాంతి. వీటిని తయారుచేసింది ఏ భారతీయ సంస్థో కాదు. స్పానిష్ లగ్జరీ పోర్స్‌లిన్ బ్రాండ్.. లాడ్రో! స్పెయిన్ నుంచి వచ్చి మరీ మన దేవతల విగ్రహాలను విక్రయించడం వెనుక లాడ్రోకు పెద్ద వ్యూహమే ఉంది. ఇప్పటికే, లాడ్రో వ్యాపారంలో పదకొండు శాతం భారత్ నుంచే జరుగుతున్నది. ఆ వాటా ఇంకొంత పెంచాలన్నది ఆలోచన. పాశ్చాత్య శిల్పాలు, గృహాలంకరణ వస్తువులు కూడా విక్రయిస్తున్నా.. 'స్పిరిట్ ఆఫ్ ఇండియా' కలెక్షన్‌లో భాగమైన దేవతా మూర్తులకే గిరాకీ ఎక్కువ. వీటి ధరలు ఎనిమిదివేల రూపాయల నుంచి రెండున్నర కోట్ల వరకూ ఉంటాయి. ఈ మధ్యే లిమిటెడ్ ఎడిషన్‌గా తీసుకొచ్చిన 'కృష్ణార్జున-గీతా సందేశం' విగ్రహాలు శరవేగంగా అమ్ముడవుతున్నాయి. ధర అక్షరాలా ముప్పై తొమ్మిది లక్షలు. కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి విగ్రహానికి లభిస్తున్న ఆదరణ ఆ విదేశీ సంస్థను ఆశ్చర్యానికి గురిచేసింది. దీంతో ధరను రూ. పద్దెనిమిదిన్నర లక్షల నుంచి అమాంతం ముప్పై లక్షలకు పెంచేశారు. ఆన్‌లైన్ విక్రయాలు కూడా గణనీయంగా పెరిగాయని చెబుతున్నారు తయారీదారులు. ఈ మధ్యే లాడ్రో ఢిల్లీలో సువిశాలమైన షోరూమ్‌ను ప్రారంభించింది. 'భారత్‌లో విస్తరించాలనే ప్రయత్నంలో ఇది తొలి అడుగు' అంటారు ఆ సంస్థ సీఈవో అనా రోడ్రిగ్స్. భారతీయ సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. ఆ అవగాహన వల్లే కావచ్చు.. స్పిరిట్ ఆఫ్ ఇండియా కలెక్షన్‌కు ఇక్కడి కంటే అమెరికాలోనే గిరాకీ ఎక్కువ' అంటారు ఆమె.







# క్షణాల్లో బనానాతో బర్ఫీ..

**తయారీ విధానమిలా:**

ఒక పాత్రలో కొబ్బరి కోరు, బెల్లం తురుము, పాలు పోసుకుని.. సిమ్ ఫ్లేమ్‌లో స్టవ్ మీద పెట్టుకుని గరిటెతో కలుపుతూండాలి. కాస్త దగ్గర పడుతున్న సమయంలో నెయ్యి, అరటిపండు గుజ్జు, మిల్క్ పౌడర్, ఏలకుల పొడి వేసి గరిటెతో తిప్పుతూండాలి. మిశ్రమం మొత్తం దగ్గర పడగానే.. ఒక బౌల్లోకి తీసుకుని జీడిపప్పు, బాదం ముక్కలతో గార్నిష్ చేసి మూడు నాలుగు గంటల పాటు ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. అనంతరం కావలసిన షేప్‌లో ముక్కలుగా కట్ చేసుకుని సర్వ్ చేసుకోవాలి.

## బనానా జాంగ్రీ బర్ఫీ తయారీకి కావల్సినవి

**అరటిపండ్లు - 3 (చిన్న చిన్న ముక్కలుగా తరిగి మిక్సీ పట్టుకోవాలి)**

**కొబ్బరి కోరు - ఒకటిన్నర కప్పులు, నెయ్యి - 3 టేబుల్ స్పూన్లు,**


**మిల్క్ పౌడర్ - 1 కప్పు, బెల్లం తురుము (జాంగ్రీ) - ముప్పావు కప్పు,**

**ఏలకుల పొడి - అర టీ స్పూన్ (అభిరుచిని బట్టి),**

**చిక్కటి పాలు - పావు కప్పు (కాచినవి),**

**జీడిపప్పు, బాదం ముక్కలు - గార్నిష్‌కి సరిపడా**

# అతిగా ఆలోచిస్తున్నారా?




**మిత్ర ఒక ప్రముఖ ఎంఎన్‌సీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. తన పనితీరుతో రెండేళ్లలోనే టీమ్ లీడర్‌గా, నాలుగేళ్లలో ప్రాజెక్ట్ మేనేజర్‌గా ఎదిగాడు. ఆ తర్వాతే అసలు సమస్య మొదలైంది. ప్రతి ప్రాజెక్ట్ గురించీ ఒకటికి పదిసార్లు ఆలోచించేవాడు. పదే పదే మీటింగ్‌లు పెట్టేవాడు. కానీ ఏ నిర్ణయమూ తీసుకునేవాడు కాదు. దాంతో ప్రాజెక్టులు ఆలస్యమయ్యేవి. దీంతో మేనేజ్‌మెంట్ అతని పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేయసాగింది. ఆలోచనల నుంచి తప్పించుకోవాలని ఎంత ప్రయత్నించినా మిత్రకు సాధ్యం కావడంలేదు. ఆఖరుకు కాఫీ తాగాలా, టీ తాగాలా అనే విషయం మీద కూడా అతిగా ఆలోచించడం అతనికే చిరాకు కలిగిస్తోంది.**

# చిటికెలో గోధుమ బిస్కట్స్..

గోధుమ బిస్కట్స్ తయారీకి కావలసినవి: గోధుమ పిండి– 2 కప్పులు పంచదార పొడి – ముప్పావు కప్పు పైనే(అభిరుచిని బట్టి పెంచుకోవచ్చు), ఉప్పు – కొద్దిగా, కుకింగ్ సోడా – చిటికెడు పుచ్చగింజలు – 1 టీ స్పూన్ సోంపు – 1 టీ స్పూన్ నువ్వులు – 2 టీ స్పూన్లు, నెయ్యి, నీళ్లు – పావు కప్పు చొప్పున నూనె – డీప్ ఫ్రైకి సరిపడా

తయారీ విధానమిలా: ముందుగా ఒక బౌల్లో గోధుమ పిండి, పంచదార పొడి, ఉప్పు, కుకింగ్ సోడా వేసుకుని బాగా కలుపుకోవాలి. అందులో పుచ్చగింజలు, సోంపు, నువ్వులు, నెయ్యి, నీళ్లు పోసుకుని బాగా కలిపి ముద్దలా చేసుకోవాలి. ఆ ముద్దను 15 నిమిషాల పాటు మూతపెట్టి పక్కన పెట్టుకోవాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని మరోసారి బాగా మెత్తగా చేత్తో కలిపి.. చిన్న చిన్న బిస్కట్స్‌లా చేసుకుని.. నూనెలో దోరగా వేయించుకోవాలి.





# విద్య, వైద్యం, వ్యవసాయంపై ఎమ్మెల్యే బాలు నాయక్ దృష్టి

**ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుతో విద్యా విప్లవం**

**విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బాలు నాయక్**





దేవరకొండ మే 29 వార్త మిర్రర్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ స్పష్టం చేశారు. మార్కెట్ యార్డ్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య, విద్యుత్, సాగునీరు, రహదారులు, వైద్య సేవలు వంటి కీలక రంగాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు.దేవరకొండలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. “దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులు ఒకే చోట అన్ని రకాల విద్యను అభ్యసించేలా అన్ని నియోజకవర్గాల్లో స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నాం” అని ఆయన పేర్కొన్నారు. మొదటి దశలో 55 స్కూళ్లను ఏర్పాటు చేయగా, రెండవ దశలో దేవరకొండకు అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు. స్థలం సేకరణలో ఆలస్యం వల్ల మొదటి దశలో అవకాశం రాకపోయినా, రెండవ దశలో లభించిందని, త్వరలో టెండర్లు పిలుస్తామని తెలిపారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రూ. 200 కోట్లు మంజూరు కావడం గొప్ప విషయమని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని వసతులతో ఈ పాఠశాలలను నిర్మిస్తున్నామని వివరించారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.విద్యుత్ సమస్యల పరిష్కారంపై మాట్లాడుతూ, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమే కందుకూరు గ్రామంలో సబ్-స్టేషన్‌ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. నేరేడుగొమ్ములో సబ్-స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసి త్వరలో మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 32కేవీ సబ్-స్టేషన్లు నాలుగు మంజూరయ్యాయని, అదనంగా పోలేపల్లి, పొగిల్లా, చెన్నారం గ్రామాల్లో సబ్-స్టేషన్ల మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, శేరిపల్లి సబ్-స్టేషన్ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు.సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారిస్తూ, లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎస్ ఎల్ బి సి కి సంబంధించి కొత్త మిషన్ వచ్చిందని, పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. అబ్బాభవాని ప్రాజెక్టును వచ్చే జూన్ మాసం నాటికి ప్రారంభిస్తామని, తద్వారా రైతులకు నీటిని అందిస్తామని పేర్కొన్నారు. దేవరకొండ పట్టణంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి రూ. 50 కోట్లు మంజూరయ్యాయని, AKBR ప్రాజెక్టు పనులను కూడా జూన్ నాటికి పూర్తి చేసి రైతులకు నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు.దేవరకొండ ఏరియా హాస్పిటల్‌ను 200 పడకల ఆసుపత్రిగా విస్తరించడానికి ప్రతిపాదనలు పంపుతామని ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రకటించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.ఈ సమావేశం ద్వారా ఎమ్మెల్యే బాలు నాయక్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా విద్య, వ్యవసాయం, మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ మరుపాకుల అరుణసురేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా, వున్నా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని సైతం కొంటామన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**నకిలీ విత్తనాలు అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి**

**తడిసిన ధాన్యాన్ని సంబంధిత అధికారులు కొనకపోతే బీసీ రాజ్యాధికార సమితి హెల్ప్ లైన్ నం 7386117888 ను సంప్రదించాలని రైతులకు సూచన**

**దాసు సురేశ్ - వ్యవస్థాపక అధ్యక్షులు,బీసీ రాజ్యాధికార సమితి...**

వరంగల్ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...తడిసిన ధాన్యాన్ని సైతం కొంటామని, నష్టపోయిన రైతులను ఆదుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటించడాన్ని సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ హైదరాబాద్ లోని తమ కేంద్ర కార్యాలయం నుండి ఒక ప్రకటనను వెల్లడించారు.. ఇటీవల కురుస్తున్న వర్షాలతో మార్కెట్ యార్డుకు తరలించిన ధాన్యాన్ని భద్రపరిచే సదుపాయం లేకపోవడం వలన తీవ్రంగా నష్టపోయిన రైతుల పక్షాల వరంగల్ జిల్లాలోని నర్సంపేట మార్కెట్ యార్డులో తమ కార్యకర్తలు ధర్నాకు దిగారన్నారు.. అన్ని జిల్లాలలోని తమ కార్యవర్గ సభ్యులు రైతులకు సంఘీభావంగా నిలిచి ఉద్యమ కార్యాచరణను సిద్ధం చేశామన్నారు .. ఇదే తరుణంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం శుభపరిణామమన్నారు .. ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు 10 వేల రూపాయల పరిహారాన్ని రెట్టింపు చేసి తదుపరి కాలానికి విత్తనాలను, యూరియాను ఉచితంగా సరఫరా చేయాలన్నారు.. ఖరీఫ్ పంటకు సిద్ధమవుతున్న



రైతులను నకిలీ విత్తనాల బెడద వెంటాడుతున్న నేపథ్యంలో బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ఆదేశానుసారం వరంగల్ జిల్లా ఇంచార్జి వంగ రవి యాదవ్ నకిలీ విత్తనాలు అమ్ముతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నర్సంపేట ఆర్డీవో, తాహాసిల్దార్, వ్యవసాయ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేసారు..ప్రభుత్వ అనుమతి లేనిదే విత్తనాలు పురుగు మందులు విక్రయించకుండా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ లేని షాపులను ,ప్రభుత్వ అనుమతి లేని షాపులను తక్షణమే సీజ్ చేయాలన్నారు .విత్తనాల పైన ప్రత్యేక దృష్టి సారించి చిన్న సన్నకారు రైతులకు నష్టం వాటిల్లకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలనీ అవసరమైతే పీడీ యాక్టు ను అట్టి వ్యాపారస్థులపై ప్రయోగించాలనీ నియోజకవర్గ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కొక్కు అశోక్ ,సిలువేరు రవీందర్, కీసరి మొగిలి ,దనసరి అఖిల్, ఈసం సురేష్ , తదితర రైతులు బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రికార్డు స్థాయికి చేరిన పసిడి ధర..

## నయా ట్రెండ్ మొదలైందిగా..! ఇంతకీ అదేంటో ...

అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతున్నది. ఈ క్రమంలో బంగారం ధరలు పతనమయ్యాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో 3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది. శుక్రవారంతో పోలిస్తే బంగారం ధర రూ.2వేల వరకు పెరిగిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. బంగారం రికార్డు స్థాయి ధర రూ.లక్ష మార్క్‌ని చేరుకునేందుకు కేవలం రూ.4,500 దూరంలో ఉన్నది. ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయి. బాంబే బులియన్ అసోసియేషన్ సభ్యుడు, ఆభరణాల వ్యాపారి సంజయ్ కొఠారి మాట్లాడుతూ బంగారం ధర రికార్డు స్థాయిలో ఉందన్నారు. దాంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని చెప్పారు. పెళ్లిళ్ల సీజన్ కారణంగా 80శాతం మంది వినియోగదారులు రీసైకిల్ చేసిన బంగారాన్ని అంటే.. పాత ఆభరణాలను కొత్తగా తయారు చేయించుకుంటున్నారని చెప్పారు. పాత బంగారాన్ని అమ్మి దాని స్థానంలో కొత్త ఆభరణాలను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. కష్టమర్లు బంగారు నాణేలు, గతంలో కొనుగోలు చేసిన బంగారాన్ని విక్రయిస్తూ ఆభరణాలుగా మార్చుకుంటున్నారన్నారు. ఇంత ఎక్కువ ధరలు ఉన్నా.. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో అధిక ఆదాయవర్గం మాత్రమే షాపింగ్ చేస్తున్నట్లుగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వెండితో చేసిన చిన్న వస్తువులను కొనుగోలు చేస్తున్నారని.. ఇందులో బహుమతులుగా ఇచ్చే కాళ్ల పట్టీలు, తేలికపాటిక వస్తువులకు 10శాతం వరకు డిమాండ్ ఉంటుందని చెప్పారు.బాంబే బులియన్ అసోసియేషన్ జాతీయ ప్రతినిధి కుమార్ జైన్ మాట్లాడుతూ.. ప్రస్తుతానికి, వినియోగదారులు బంగారం కొనడానికి ముందు కొంచెం ఓపికపట్టాలని.. పెట్టుబడి పెట్టాలనుకుంటే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (%ూఖూ%) ద్వారా గోల్డ్ ఈటీఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలన్నారు. ఎందుకంటే బంగారం ఖరీదైందని.. ప్రస్తుతం దాన్ని భౌతికంగా కాకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోలు చేయాలని చెప్పారు. అమెరికా -చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తత, సుంకాల ఆందోళనల కారణంగా ఇటీవల కొద్దిరోజులు ధరలు పతనమయ్యాయి. కానీ, తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర రికార్డు స్థాయిలో 3200 డాలర్లకు చేరింది. రాబోయే రోజుల్లోనూ పసిడి, వెండి ధరలు సైతం పెరగడం ఖాయమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నారు. అనిశ్చితి వాతావరణంలో భౌతికంగా బంగారం కొనుగోలు చేయకుండా.. సురక్షితమైన పెట్టుబడుల్లో ఒకటైన గోల్డ్ ఈటీఎఫ్ ద్వారా పెట్టుబడులను ఎంచుకోవచ్చని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

# తల్లిదండ్రుల క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయంతో అనాధలైన పిల్లలు

**- వీరిని ఆదుకోవడం మన బాధ్యత.! సహాయకులు స్వచ్ఛందంగా ముందుకు రావాలి**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కోయిలగూడెం గ్రామంలో ఆర్థిక సమస్యలతో భార్యాభర్తల మధ్య మనస్పర్ధల కారణంగా ఆత్మహత్య చేసుకున్న గోశిక భాస్కర్ భర్త చావు తట్టుకోలేని భార్య ఈనెల 13న ఆత్మహత్య చేసుకున్న భార్య మరణంతోతమ పిల్లలు ఆనాధలు అయ్యారు బాబు 10 సంవత్సరాలు పాప 5 సంవత్సరాలు వయస్సు వీళ్ళ పోషణ చూసుకోవడానికి తాత, నానమ్మ వృద్ధాప్యంలో ఉన్నారు. ఇప్పుడు ఈ పిల్లల భవిష్యత్తుఏంటో అర్థం కానీ పరిస్థితి లో ఉంది ఆర్థికంగా చాలా వెనుకబడిన కుటుంభం ఆ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచన చేసి వీరి పోషణకు సహాయం అందించడానికి స్వచ్ఛంద సంస్థలు, ప్రముఖ రాజకీయ నాయకులు, మాజీ, కాబోయే ప్రజా ప్రతినిధులు దాతలు ముందుకు రావాలి.! ఆ అనాధ పిల్లలను ఆదుకోవాలి.! వారి కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులు. ఈ అనాధ పిల్లలను ఆదుకోవడానికి దైవమూర్తులుగా ముందుకు రావాలని కోరుకుంటూ......వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్

# మేలు మరిచి విషం చిమ్మింది..

# భారతీయుల దెబ్బకు టర్కీ, అజర్‌బైజాన్ విలవిల

“చెరపకురా చెడేవు..” అంటారు మన పెద్దలు. ఇప్పుడు ఇదే సామెతను టర్కీస్‌లో గుర్తు చేసుకుంటోంది ఆ దేశం. భారతదేశంపై దాడికి పాకిస్తాన్‌కు ఆయుధాలు అందించిన టర్కీని.. కోలుకోలేని దెబ్బతిస్తున్నారు భారతీయులు. బాయ్‌కాట్ టర్కీ అంటూ టూరిజంతోపాటు వస్తువులను కూడా బహిష్కరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి భారతీయుల బాయ్‌కాట్ నిర్ణయం పిడుగులా మారింది. చెరపకురా చెడేవు..” అంటారు మన పెద్దలు. ఇప్పుడు ఇదే సామెతను టర్కీస్‌లో గుర్తు చేసుకుంటోంది ఆ దేశం. భారతదేశంపై దాడికి పాకిస్తాన్‌కు ఆయుధాలు అందించిన టర్కీని.. కోలుకోలేని దెబ్బతిస్తున్నారు భారతీయులు. బాయ్‌కాట్ టర్కీ అంటూ టూరిజంతోపాటు వస్తువులను కూడా బహిష్కరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి భారతీయుల బాయ్‌కాట్ నిర్ణయం పిడుగులా మారింది.అపకారికి సైతం ఉపకారం చేయడం భారత్ నైజం. కానీ ఆపదలో ఆదుకున్న ఉపకారికి కూడా అపకారం తలపెట్టి తన బుద్ధిని చాటుకుంది టర్కీ. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టింది భారత్. దీంతో పాక్‌కు అనుకూలంగా వ్యవహరించిన టర్కీ. మనదేశంపై దాడి చేసేందుకు క్షిపణులు, డ్రోన్లను సరఫరా చేసింది. ఆ డ్రోన్లతోనే భారత భూభాగంపై దాడి చేసింది పాకిస్తాన్. 2023లో టర్కీని భారీ భూకంపం వణికించినప్పుడు అన్ని దేశాల కంటే ముందు ఆపరేషన్ దోస్త్ పేరుతో ఆదుకుంది భారత ప్రభుత్వం. ఆ మేలును మరిచిపోయిన టర్కీ.. భారత్‌పైనే విషం చిమ్మింది. దీంతో ఎర్డోగాన్ ప్రభుత్వం తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు..భారతీయులు.టర్కీ చేసిన ద్రోహంతో రగిలిపోతున్న భారతీయులు బాయ్‌కాట్‌టర్కీ పేరుతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. చ%దీశీఎఖ్ఘబతీనివఎ% అంటూ ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులను నిరాకరిస్తున్నారు. టర్కీ పర్యాటకంతో పాటు టర్కీ ఎయిర్ లైన్స్ కోసం మనం ఖర్చు చేసే ప్రతి రూపాయి మన జాతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబడే వారికి మద్దతు ఇస్తుందని.. అందుకే ఈ బాయ్ కాట్ టర్కీ ఉద్యమం అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. టర్కీతో పాటు పాకిస్తాన్‌కు మద్దతుగా నిలిచిన అజర్‌బైజాన్‌కు కూడా భారతీయులు షాక్ ఇస్తున్నారు. ఆ రెండు దేశాలకు ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. అంతే కాకుండా అత్యవసరం అయితే తప్ప ఆ దేశాలకు ప్రయాణాలు పెట్టుకోవద్దని సూచిస్తున్నాయి.ప్రముఖ టూరిస్ట్ సర్వీసెస్ సంస్థ ‘కాక్స్ అండ్ కింగ్స్’.. టర్కీ, అజర్‌బైజాన్‌లకు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. మరో ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ ఈజ్ మై ట్రిప్ కూడా అత్యవసర పరిస్థితులుంటే తప్ప టర్కీ, అజర్‌బైజాన్‌లను సందర్శించవద్దని కోరింది. ట్రావోమింట్ అనే మరో ట్రావెల్ ప్లాట్‌ఫామ్ కూడా టర్కీ, అజర్‌బైజాన్‌లకు సంబంధించిన అన్ని రకాల ప్రయాణ ప్యాకేజీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే చేసుకున్న బుకింగ్‌లు రద్దు చేసుకుంటే ఎలాంటి క్యాన్సలేషన్ ఫీజులు వసూలు చేయబోమని స్పష్టం చేసింది. గోవాలో టర్కిష్ పౌరులకు ఎలాంటి వసతి సేవలను అందించకూడదని తాము నిర్ణయించుకున్నట్లు గోవా విల్లాస్ సంస్థ వెల్లడించింది. టర్కిష్ ఎయిర్ లైన్స్‌తో తన భాగస్వామ్యాన్ని ముగించినట్లు గో హెూమ్ స్టేస్ సంస్థ ప్రకటించింది. పర్యాటకంపై ఆధారపడ్డ ఆ దేశాలపై ఈ నిర్ణయం భారీగా ప్రభావం చూపుతోంది.పుణేలోని వ్యాపారులు సైతం టర్కీ యాపిల్స్‌ను బహిష్కరిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ కనిపించకుండా పోయాయి. పుణే మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ సీజన్ టర్నోవర్ రూ.1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. వ్యాపారుల తాజా నిర్ణయం పండ్ల మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. అయినప్పటికీ వర్తకులు దీన్ని కేవలం ఆర్థిక నిర్ణయంగా కాకుండా, ప్రభుత్వానికి, సాయుధ బలగాలకు సంఘీభావంగా చూస్తున్నామని చెబుతున్నారు. ఇక ఈ మధ్యకాలంలో టర్కీ మార్బుల్, కార్పెట్స్, డిజైనర్ వేర్స్, ఫర్నిచర్, లైట్స్‌కు కూడా భారత్‌లో డిమాండ్ పెరిగింది. తాజా పరిణామాల నేపథ్యంలో వాటి వ్యాపారంపై కూడా ప్రభావం కనిపిస్తోంది. దీంతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి..భారతీయుల నిర్ణయం పిడుగులా మారింది.

# మార్కెట్‌కు ఎలక్ట్రిక్ కిక్.

# త్వరలో లాంచ్ కాబోయే ఈవీ కార్లు ఇవే.

ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ అమాంతం పెరుగుతుంది. చాలా దేశాల్లో క్రూడ్ ఆయిల్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఈవీ వాహనాలపై ప్రత్యేక సబ్సిడీలను అందిస్తున్నాయి. అయితే ఈవీ వాహనాల్లో స్కూటర్లు ఎక్కువ ప్రజాదరణ పొందినా ఇటీవల కాలంలో ఈవీ కార్ల కొనుగోలు కూడా భారీగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో 2025లో భారత్‌లో లాంచ్ కాబోయే కార్ల గురించి కీలక విషయాలను తెలుసుకుందాం.ఎలక్ట్రిక్ వాహనాల విభాగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. అగ్రశ్రేణి కార్ల తయారీ సంస్థలన్నీ ఐసీఈ నుంచి నుండి ఈవీ వాహనాలవైపు వేగంగా మారుతున్నారు. కియా, మహీంద్రా, మారుతి సుజుకి, టాటా ఎంజీ వంటి కంపెనీలు కొత్త కార్లను లాంచ్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది రిలీజవ్వబోయే ఈవీ వార్ల గురించి తెలుసుకుందాం. కియా క్లావిస్ ఈవీకియా క్లావిస్ ఈవీ త్వరలో లాంచ్ కానుంది. కియా కంపెనీ ఇప్పటికే ఈ మోడల్ ఇంధన వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. ఈ మోడల్‌లో భవిష్యత్‌లో ఈవీ వెర్షన్ లాంచ్ కానుందని నిపుణులు చెబుతన్నారు. ఈ మోడల్ హాట్ సెల్లింగ్ ఉత్పత్తిగా ఉంది. క్రెటా ఎలక్ట్రిక్ నుండి చాలా కీలకమైన హార్డ్‌వేర్‌ను తీసుకుంటుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి మోడల్ రెండు బ్యాటరీ కాన్ఫిగరేషన్‌లలో అందించే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. ఎంజీ ఎం9భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించిన జేఎస్‌డబ్ల్యూ ఎంజీ ఎం9ని భారత మార్కెట్‌కు త్వరలో తీసుకురానుంది. ఎంజీ ప్రీమియం శ్రేణిలో ఉన్న ఈ కారు 90 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే ఈ కారును ఓ సారి ఛార్జ్ చేస్తే దాదాపు 430 కి.మీ. మైలేజ్ అందిస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు.విద్యార్థులు మళ్లీ బడిబాట.. తెరుచుకోనున్న విద్యాసంస్థలు!మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్‌ఓ మహీంద్రా కంపెనీ ఎక్స్‌యూవీ 3 ఎక్స్‌ఓ కారును ఈవీ వెర్షనలో త్వరలో లాంచ్ చేయనుంది. ఈ కారు 2025 చివర్లో మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ లాంచ్ గురించి కంపెనీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. అధికారికంగా లాంచ్ అయిన తర్వాత, ఈ మోడల్ టాటా పంచ్ ఈవీకు నేరుగా పోటీగా ఉంటుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. టాటా హారియర్ ఈవీ2025 బీఎంజీఈ సమయంలో టాటా కంపెనీ హారియర్ ఈవీను ప్రదర్శించింది.